# సమగ్రాభివృద్ధే ఆయన గమ్యం

## కాంగ్రెస్ అధికార ప్రతినిధి కలవకుంట్ల గోపాల్

ఖమ్మం ప్రకాష్ నగర్ వంతెన, పోలీస్ కమిషనరేట్, మోడ్రన్ వ్యవసాయ మార్కెట్, మూడు బొమ్మల సెంటర్, విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తీగల వంతెన, మున్నేరు రిటర్నింగ్ వాల్, రైల్వే అండర్ బ్రిడ్జి, రైల్వే ఓవర్ బ్రిడ్జి, వాటర్ ఫిల్టర్ బెడ్ ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని అభివృద్ధి కార్యక్రమాలు.. రూ. కోట్లాది విలువైన ప్రగతి పనులు ఇదీ ఒక్క ఖమ్మం త్రీటౌన్ పరిధి లోకి



వచ్చే అభివృద్ధి కార్యక్రమాలు. ఇవి గాక ఇంకా చెప్పాల్సినవి కూడా చాలానే ఉన్నాయి. ఒక్క త్రీటౌన్‌కే ఇంత చేస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎంత అభివృద్ధి చేసి ఉంటాడో అర్థం చేసుకోవాల్సి ఉంది. ఇదీ రాజకీయ దురంధరుడు, అభివృద్ధి ప్రదాత, నేటి తరం మచ్చలేని నాయకుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మార్క్ అంటే. అందుకే ఆయనది అభివృద్ధి మంత్రం అనక తప్పదనిపిస్తుంది. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా నాలుగు దశాబ్దాల నమ్మకమైన నాయకత్వం మంత్రి తుమ్మల సొంతమనే చెప్పాలి. ఒక నాయకుడు నలభై ఏండ్ల పాటు నలుగురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పనిచేసి తన కీర్తి కిరీటంలో ఎన్నో మైలు రాళ్లు దాటిన మంత్రి తుమ్మల ప్రస్థానం నాటి, నేటి తరానికి నిఖార్సయిన నాయకత్వమనే చెప్పాలి. ఎందుకంటే ఆయనను అత్యంత దగ్గరనుండి చూసిన వారిలో నేనూ ఒకడిని కావడం ఆయన మనసు ఎలాంటిదో తెలుసుకున్న వాడిగా కలవకుంట్ల గోపాల్ అనే నేను మంత్రి తుమ్మల అనుచరుడనని చెప్పుకోవడం గర్వంగా ఫీలవుతాను.

**ది మినిస్టర్ తుమ్మల 1986....2026**

మంత్రిగా తుమ్మల నలభై ఏళ్ళ ప్రస్థానం నలుగురు ముఖ్యమంత్రులు ఎన్టీఆర్ చంద్రబాబు, కేసీఆర్, ప్రస్తుతం రేవంత్ క్యాబినెట్ లో మంత్రిగా తుమ్మల తన కీర్తి కిరీటంలో ఎవరికీ అందని విలువలు తన రాజకీయ జీవితంలో సాధించి చూపారు. ప్రధానం గా ఎన్టీఆర్ కేబినెట్ లో మంత్రి గా 1986 మే 14 తేదీన తుమ్మల ప్రమాణ స్వీకారం, చంద్రబాబు కేబినెట్ లో మంత్రి గా అక్టోబర్ 8, 1995 లో ప్రమాణ స్వీకారం, 2014 డిసెంబర్ 16 కేసీఆర్ కేబినెట్ లో మంత్రిగా ప్రమాణ స్వీకారం, 2023 డిసెంబర్ 7 రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రిగా తుమ్మల ప్రమాణ స్వీకారం చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకే పాటు ఉమ్మడి ఏపీ, తెలంగాణ సమగ్రాభివృద్ధికి శ్రీకార చుట్టారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం మంత్రిగా తుమ్మల రికార్డ్ సాధించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చరిత్రలో తనదైన ముద్ర వేసిన మంత్రి తుమ్మల 1986 మే 14....ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్రలోనే కాదు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయాల్లో తనదైన చెరగని ముద్ర వేసిన తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చారిత్రాత్మక రోజునుండి నేటికీ అలుపెరగని అభివృద్ధి ప్రధాతగా ముందు కెళుతున్నారు. నాడు అన్న ఎన్టీఆర్ ఆశీర్వాదం తో రాజకీయ ఆరంగేట్రం చేసిన తుమ్మల సత్తుపల్లి నియోజకవర్గంలో గెలిచి ఎన్టీఆర్ క్యాబినెట్ లో మంత్రిగా నియామకం అయ్యారు. చిన్న నీటి పారుదల శాఖ మంత్రిగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వాగులు వంకలు నదులు పై ఎంతో పట్టు సాధించి తాగు సాగు నీటి ప్రాజెక్టుల రూపకల్పన లో నిపుణుడిలా మారారు. చంద్రబాబు గారి కేబినెట్ లో 1995 అక్టోబర్ 8 న మైనర్ ఇరిగేషన్ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేశారు. 1996 ఆగస్ట్ 20 న ప్రోహిబిషన్ శాఖా మంత్రిగా బాధ్యతలు 1996 డిసెంబర్ 5 తేదీన మేజర్ మీడియం ఇరిగేషన్ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం 1999 అక్టోబర్ 22 తేదీన ఎక్సైజ్ శాఖ మంత్రి గా బాధ్యతలు, 2001 నవంబర్ 26 తేదీన ఆర్ అండ్ బీ శాఖ మంత్రిగా బాధ్యతలు 2014 జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కేసీఆర్ గారి మొదటి క్యాబినెట్ లో 2014 డిసెంబర్ 16 మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రేవంత్ రెడ్డి గారి క్యాబినెట్ లో 2023 డిసెంబర్ 7 వ్యవసాయ శాఖ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేశారు. 1986 నుంచి 2026 వరకు నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్టీఆర్ గారు చంద్రబాబు గారు కేసీఆర్ ప్రస్తుతం రేవంత్ రెడ్డి గారి కేబినెట్ లో మంత్రిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిలో చరిత్రలో నిలిచేలా తనదైన ముద్ర వేశారు మంత్రి తుమ్మల భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో ..పూజ్యులు ఎన్టీఆర్ గారి దీవెనలతో రాజకీయాల్లో అడుగు పెట్టి తుమ్మల పిన్న వయసు లో మంత్రిగా అవకాశం దక్కడంతో.. పదవి దర్పం కోసం కాదు ప్రజా సేవకే మంత్రి పదవి అనే క్రమశిక్షణ తో అవినీతి రహితంగా పాలనలో ముద్ర వేశారు. తుమ్మల ప్రస్థానంలో మంత్రి తుమ్మల ప్రాధాన్య రంగాలుగా రహదారులు, ఇరిగేషన్‌తో పాటు అనేక ప్రాజెక్టులున్నాయి.



**కలవకుంట్ల గోపాల్,**
**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి**
**9848160526**